తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

02 ఏప్రిల్ 2026

Follow :

# గ్రామాల కంటే మెరుగ్గా అభివృద్ధి పనులు

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**మోమిన్‌పేట ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మోమిన్‌పేట మండలంలోని అన్ని గ్రామాల కంటే మెరుగ్గా అభివృద్ధి పనులు దూసుకుపోతున్నా మేకవనంపల్లి గ్రామ సర్పంచ్ కొనింటి సుశీల పేర్కొన్నారు. గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ విధులతో వాడవాడల్లో సిసి రోడ్లు డ్వాక్రా భవనం వర్క్ షెడ్డు నిర్మాణం పాఠశాల ప్రవారిగూడా పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి అనేక కార్యక్రమాలు ప్రారంభించామని సిసి రోడ్లు పూర్తి అయ్యాయని డ్వాక్రా భవనం వర్క్ షెడ్డు ప్రమారీ గోడ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రజాప్రతినిధుల మండల స్థాయి అధికారుల సహకారంతో పనులన్నీ వేగవంతంగా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో మేక వనంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నానని, అందుకు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మండల స్థాయి అధికారులు సహకారం అందించి అభివృద్ధికి కలిసికట్టుగా సహకారం ఇవ్వాలని ఆమె కోరారు.

# పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

### చౌడాపూర్ మండలంలో కలెక్టర్ పర్యటన



**చౌడాపూర్, (జనం సాక్షి) :** పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ఫర్టిలైజర్ దుకాణం, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యవసర సరకుల అమ్మక కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్ర సందర్శనతోపాటు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) ప్రత్యేక తరగతిలో ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ప్రతి సబ్జెక్టు పైన పూర్తి పట్టును సాధించేలా విద్యాబోధన చేయాలన్నారు. ముఖ్యమైన ప్రశ్నలకు తర్ఫీదు ఇస్తూనే, గత సంవత్సరం వచ్చిన ప్రశ్నాపత్రాలకు సమాధానాలు విద్యార్థుల ద్వారా రాబట్టే విధంగా విద్యాబోధన చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన కిచెన్ షెడ్, బాత్ రూమ్ లను వెంటనే నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటలను పరిశీలించి, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని టీచర్ కు సూచించారు. గర్భిణి, బాలింతల వివరాలపై ఆరా తీస్తూ బాలామృతం అందరికీ ఇవ్వాలని సూచిస్తూ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సామ్ మామ్ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకను గుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి కలెక్టర్ సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో ఏమైనా సాంకేతిక సమస్యల ఉంటే సరిచేసి లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు ఫర్టిలైజర్, రేషన్ డీలర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్ల వద్ద ఎరువులు పూర్తిగా అయిపోక ముందే ముందస్తుగా ఇండెంట్ పెట్టి యూరియాను తెప్పించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సోమలింగం, ఎంఇఓ రామచందర్, సర్పంచ్ నవీన్ ఉన్నారు.

# సామాజిక అవగాహన కోసం ఫ్లాష్ మాబ్

### నిర్వహించిన చైతన్య డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయ విద్యార్థులు




**మొయినాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** సామాజిక బాధ్యతను చాటి చెబుతూ, యువతలో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో, హిమాయత్‌నగర్ (మొయినాబాద్ మండలం)లోని చైతన్య డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ రోజు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ కూడళ్లలో వరుసగా ఫ్లాష్ మాబ్ కార్యక్రమాలను నిర్వహించారు. యువతలో ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు ధూమపానం వల్ల కలిగే హానులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని విశ్వవిద్యాలయ డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి. హెచ్. సాత్విక రెడ్డి తెలిపారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ఈ ఫ్లాష్ మాబ్ ప్రదర్శనలు సంగీతం, నృత్యం మరియు ప్రభావవంతమైన దృశ్య సందేశాల సమ్మేళనంగా సాగాయి. ఒకే విధమైన దుస్తులు ధరించిన విద్యార్థులు సాధారణ పాదచారుల్లా కనిపిస్తూ, ఒక్కసారిగా సమకాలీన నృత్య ప్రదర్శనలలోకి మారడం ద్వారా మాదకద్రవ్యాల సమస్య సమాజంలో ఎలా దాగి ఉందో ప్రతిబింబించారు. “మాదకద్రవ్యాలు వద్దు”, “ధూమపానం వద్దు” వంటి బలమైన నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ నినాదాలు రద్దీ కూడళ్లలో మార్మోగి, పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించాయి. వినోదాత్మక ప్రదర్శనలతో పాటు, ఈ కార్యక్రమం లోతైన సామాజిక సందేశాన్ని కూడా అందించింది. ప్లకార్డులు, హావభావాలు, అభినయాల ద్వారా వ్యసనాల వల్ల కలిగే శారీరక, భావోద్వేగ మరియు సామాజిక ప్రభావాలను విద్యార్థులు స్పష్టంగా ప్రతిబింబించారు. మాదకద్రవ్యాలు మరియు ధూమపానం కుటుంబాలను ఎలా దెబ్బతీస్తాయో, వ్యక్తిగత జీవితాన్ని మరియు వృత్తిని ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. అలాగే, తోటివారి ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, అవసరమైనప్పుడు సహాయం కోరడం వంటి అంశాల ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. అనేక మంది ప్రయాణికులు తమ ప్రయాణాలను ఆపి ప్రదర్శనను వీక్షించడం, వీడియోలు తీయడం, విద్యార్థులతో సంభాషించడం జరిగింది. సాంప్రదాయ అవగాహన కార్యక్రమాల కంటే ఇటువంటి ప్రత్యక్ష ప్రదర్శనలు మరింత ప్రభావవంతంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సృజనాత్మకతను మరియు కృషిని అధ్యాపక బృందం, విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు. విద్యా సంస్థలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా, సామాజిక స్పృహ కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సమస్యలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది

### ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్



**నవాబుపేట ఏప్రిల్ 1(జనంసాక్షి) :** నవాబ్ పెట్ గ్రామంలో ముదిగొండ చంద్రకళ భర్త బాలకృష్ణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన శుభ సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఐదు లక్షల రూపాయలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండలం అధ్యక్షులు వెంకటయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి , నవాబ్ పేట సర్పంచ్ నరసింహ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులుగణపురం ప్రసాద్ కుమార్ చేవాళ్ల యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యకులుతలారి శేఖర్ , యాదయ్య , యావాపూర్ గ్రామ సర్పంచ్ శివానిలా లక్ష్మణ్ , పులుమామిడి సర్పంచ్ దాన నరసింహులు , చించల్ పెట్ సర్పంచ్అనసూజా అనంత రాములు , పాండు రంగారెడ్డి , మాదిరెడ్డి పల్లి రాజు, నవాబు పేట్ ఉప సర్పంచ్ లక్ష్మి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచి అనంతగిరిపల్లి ప్రభాకర్,ఉప సర్పంచ్ మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ సంగారెడ్డి, నవాబుపేట గ్రామ పంచాయతీవార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు , స్థానిక, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు



**ఉప్పల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఉప్పల్ మండలానికి చెందిన 172 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని, లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని పేర్కొన్నారు.అనంతరం రామాంతపూర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ఉప్పల్ ప్రజల శ్రేయస్సు, శాంతి, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజలందరికీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది: మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 1(జనంసాక్షి) :** దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పని చేస్తోందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నాచారం కార్తికేయ నగర్‌లో దళితుల శ్మశానవాటిక అభివృద్ధికి రూ. 1.72 కోట్ల నిధుల ను తన ప్రత్యేక చొరవతో మంజూరు చేయించామని ఆయన తెలిపారు. ఈ నిధుల మంజూరు పత్రాలను దళిత సంఘాల నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాడు ఇందిరా గాంధీ దళితుల సంక్షేమానికి కృషి చేసినట్లే, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దళితుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. దళితుల పక్షాన నిలిచిన నాయకులుగా వారు చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమం ఉప్పల్ జరిగింది. దేశంలో కుల, మతాలకు అతీతంగా ప్రజల అభ్యున్నతి కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్. మోహన్, గుంటుక కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, నూతలకంటి రాజు, మహేష్ యాదవ్, పూర్ణిమ, తుంగ తిరుపతి, బండారి రఘు, గడ్డ క్రాంతి, బొల్లం నరేష్, టి.హెచ్. బాల్‌రాజ్, అబ్రహం, గౌడెల్లి రాకేష్, ఏర్పుల నర్సింహ, ఏర్పుల నాగరాజ్, ఏర్పుల శ్రీనివాస్, ఏర్పుల సుజాత, ఏర్పుల రవీందర్, ఏర్పుల లక్ష్మీనారాయణ, అయ్యగారి రమేష్, అయ్యగారి శ్రీకాంత్, అయ్యగారి హరీష్, అయ్యగారి పవన్, గౌడెల్లి శ్రీనివాస్, గౌడెల్లి సావిత్రి, లడ్డా సుదర్శన్, మింద్రాల ప్రభాకర్, టి. శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ మంచిపేరు తేవాలి

- ఎల్లమ్మ దేవాలయాన్ని ప్రభుత్వ వెబ్ సైట్‌లో చేర్చేందుకు కృషి
- నూతన పాలకవర్గంకు శుభాకాంక్షలు



**తాండూరు ఏప్రిల్ 1(జనంసాక్షి):** ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారంతాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థాన నూతన చైర్మన్ పట్లోళ్ళ ప్రవీణ్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం లో అన్ని మౌలిక సదుపాయాలు చేసుకున్నాం.తెలంగాణ కర్ణాటక, ఆంధ్రా, మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తారు.ఎల్లమ్మ దేవాల యంను ప్రభుత్వ వెబ్ సైట్ లో చేర్చేటట్లు ప్రయత్నం చేస్తామన్నారు..ఆలయ చైర్మన్ కు 2 సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది. ఆలయ అభివృద్ధికి దోహదపడి, మంచిపేరు తెచ్చుకోవాలని చైర్మన్‌కు పాలకమండలికి సూచించారు. నియోజ కవర్గంలోని అన్ని దేవాలయాలను (జుంటుపల్లి, బద్రప్ప దేవాలయం, ఏకాం బరి, పోట్లి మహారాజ్) అభివృద్ధి చేసుకున్నాం. ముస్లిం సోదరులకు మసీదు లు, కబ్రస్తాన్, ఈద్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. క్రిస్టియన్ సోదరులకు చర్చిలను అభివృద్ధి చేస్తున్నాం.అన్ని మతాలను, అన్ని కులాలను సమానంగా చూస్తున్నాం.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రకళ, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు వడ్డే శ్రీను, బాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు నాగప్ప, నాయకులు సాయిలు, నవీన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## శ్రీశ్రీశ్రీ పోట్లీ మహారాజ్ ఆలయ అభివృద్ధికి కృషి

- దుకాణ సముదాయాలు పునఃర్నిర్మానం చేయడంలో ఆలయానికి ఆర్థిక అభివృద్ధి
- బాధ్యతతో పాలకవర్గం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు (జనంసాక్షి):** శ్రీశ్రీశ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణం శ్రీశ్రీశ్రీ సద్గురు పోట్లి మహారాజ్ దేవస్థానం యొక్క రాజగోపుర నిర్మాణానికి , దుకాణముల పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పురాతన దుకాణ సముదాయాలు పునర్నిర్మానం చేయడంలో ఆలయానికి ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని అన్నారు. బాధ్యతతో పాలకవర్గం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నరసింహులు, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, నాయకులు రవి గౌడ్, బాల్ రెడ్డి, దేవాలయ చైర్మన్ ప్రసాద్ గౌడ్, ఈవో నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంకావాలి

- ఎంఈవోగా వెంకటయ్య కృషి, నిబద్ధత అభినందనీయం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**తాండూరు (జనంసాక్షి):** విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంకావాలిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ మండల ఎంఈవోగా సేవలందిస్తూ పదవి విరమణ పొందిన వెంకటయ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. వెంకటయ్య ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకాలం పాటు తాండూర్ ప్రాంతంలో విద్య అభివృద్ధికీ కృషి చేస్తూ ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం జరిగిందని ,అదేవిధంగా విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు, విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.. పదవి విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మర్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు గారితో పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పలువురు పాల్గొన్నారు.

## శుభ్రత కార్మికులకు 4 నెలలుగా చీపురు కట్టలు లేవు

- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- సీఐటీయూ జిల్లా నాయకుడు ఎర్పుల నర్సింహా

**అబ్దుల్లాపూర్మెట్,(జనంసాక్షి):** పెద్ద అంబర్‌పేట్ డివిజన్, కుంట్లూరు డివిజన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న శుభ్రత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గత నాలుగు నెలలుగా మున్సిపల్ అధికారులు ఊడ్చే చీపురు కట్టలను అందించకపోవడంతో, కార్మికులు తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి రహదారులను శుభ్రం చేస్తున్నారు.కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్న కొంతమంది కార్మికులు మొండి కోయాలతోనే పని చేయాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, అధికారులు సమస్యను పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎర్పుల నర్సింహా మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న చీపురు కట్టలను వెంటనే కార్మికు లకు అందించాలని డిమాండ్ చేశారు. పట్టణాలు శుభ్రంగా ఉండాలంటే ముందుగా కార్మికులకు అవసరమైన పరికరాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. చీపురు కట్టలు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యాని కి నిదర్శనమని విమర్శించారు. అనంతరం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ఏఎంసి కిరణ్ కి మెమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు గుండె శివ, వరకాల బాల్‌రాజు, కార్మికులు మైసయ్యతో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.



# హెచ్సీఏ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- టిసిఏ ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి
- హెచ్సీఏ లో గత 20ఏళ్లుగా రూ,600 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం
- ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన ప్రభుత్వ సంస్థల క్లబ్ లను తక్షణమే వెనక్కి తీసుకోవాలి
- టీ20 లీగ్ టీమ్‌లను బ్యాక్‌డోర్‌లో విక్రయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలి



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్.సి.ఏ)ను తమ గుప్పిట్లో పెట్టుకొని కోట్లాది రూపాయల క్రికెట్ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టీసీఏ) ప్రధాన కార్యదర్శి ధరం గురువ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల క్లబ్‌లను కోట్లాది రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని,తక్షణమే వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. టీ20 లీగ్ టీమ్‌లను బ్యాక్‌డోర్‌లో రూ,3 కోట్లకు విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని అడ్డుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20ఏళ్లుగా విశాఖ స్కామ్ తో పాటు వివిధ రకాలుగా దాదాపు రూ.600 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని పేర్కొన్నారు. తక్షణమే దీనిపై విచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన హెచ్ సీ ఏ అధికారుల ఆస్తులను అటాచ్ చేయాలని కోరారు. ఐపిఎల్ టికెట్ల విషయంలో జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్‌ను వెంటనే నిలిపివే యాలన్నారు. గత20 సంవత్సరాలుగా హెచ్సీఏలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి ఆధారాలతో సహా రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధాన కార్యదర్శికి, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గత 20 ఏళ్లుగా క్రికెట్ అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన నిధులను వ్యవస్థాగతంగా మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. దీని వల్ల దాదాపు రూ.600 కోట్లకు పైగా నష్టం జరిగిందన్నారు. రూ.69 కోట్ల విశాఖ ఇండస్ట్రీస్ ఆర్బిట్రేషన్ చెల్లింపుల స్కామ్ కూడా ఉందని ఆయన చెప్పారు. అదేవిధంగా ఐపీఎల్ పాస్‌లు, టికెట్ల బ్లాక్ మార్కెటింగ్, ప్రతిపాదిత టీ20 లీగ్ టీమ్‌లను బ్యాక్‌డోర్ డీల్స్ ద్వారా విక్రయించేందుకు అక్రమ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా క్రీడా అభివృద్ధి కోసం కేటాయించిన 17 క్రికెట్ క్లబ్‌లను అక్రమంగా ప్రైవేటీకరించి, ప్రతి క్లబ్‌ను సుమారు రూ.2.5 కోట్ల బ్లాక్ మార్కెట్ ప్రతిఫలం తీసుకొని ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేశారని మండిపడ్డారు. 103 అసలు సభ్యత్వ క్లబ్‌లను మాయం చేసి, 80కి పైగా నకిలీ క్లబ్‌లను చేర్చి ఎన్నికలు, ఓటర్ లిస్టులను మానిప్యులేట్ చేసి సభ్యత్వ మోసాలకు పాల్పడ్డారన్నారు. సుప్రీంకోర్టు సంబంధిత ప్రక్రియల్లో కూడా ధృవీకరించిన సభ్యత్వ రిజిస్టర్ లేకపోవడం వంటి షాకింగ్ అక్రమాలు నమోదు అయ్యాయన్నారు. హెచ్సిఏలో జరిగిన అక్రమాలపై తక్షణమే ఏసీబీ, సిఐడి, సిట్ చేత విచారణ జరిపించి, హెచ్సిఏ బ్యాంక్ ఖాతాలను ఫ్రీజింగ్ చేసి, రికార్డుల స్వాధీనం చేసుకోవాలన్నారు. అక్రమార్కుల నుండి దోచుకున్న నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఎంపికైన భారతీయ విద్యా మందిర్ విద్యార్థినిలు

### పాఠశాల కరస్పాండెంట్ బాల్ రెడ్డి




**మోమిన్ పేట ఏప్రిల్ 01 (జనంసాక్షి):** భారతీయ విద్యా మందిర్ మోమిన్ పేట లో చదువుకున్న విద్యార్థులు 8 మంది తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాసి ఎంపికయ్యారు ఎంపికైన లో అఖిల్ శ్రీనిధి అర్పణ సుదీషాన ఇషిత మాధురి ప్రశాంతి లెక్షణ రెడ్డి అక్షితలు పోటీ పరీక్షల్లో నెగ్గి గురుకుల పాఠశాలలో సీటు సంపాదించుకోవడం మా పాఠశాలకు గర్వకారణం అన్నారు భారతీయ విద్యా మందిర్లో అతి తక్కువ ఫీజుతో నిరుపేద విద్యార్థులే ఎక్కువగా చదువుతున్నందున ప్రతిసారి కంటే ఈసారి 8 మంది ఎంపిక కావడం పట్ల మండల స్థాయి అధికారులు పాఠశాల కరస్పాండెంట్ బాల్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

# ఇంటింటికి సిపిఐ, ప్రజా సమస్యల పై నిత్యం పోరాటం

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**



**నిజాంపేట్ ఏప్రిల్ 1(జనంసాక్షి):** భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ప్రారంభించారు. . ఈ సందర్భంగా బాచుపల్లి మండలం నిజాంపేట్, ప్రగతి నగర్లో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేసేది కేవలం భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. బాచుపల్లి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించము అని ప్రజా సమస్యల పై దీక్షలు చేశామని గుర్తు చేశారు. ముఖ్యంగా దోమల నివారణ ముఖ్యమైన సమస్యగా మారింది అని, నిత్యావసరల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, సిఎంసీ, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజ్ పెండింగ్ ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే దేశ వ్యాప్తంగా కార్మిక కొడ్లు రద్దు చేయాలనీ కార్మిక సంఘాల నిరసన చేస్తున్నాయి అని కనుక కార్మిక వెతిరేక కొడ్లను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, నర్సింహా, కృష్ణ, దుర్గయ్య, శ్రీను, శంకర్, మహేష్, మల్లేష్, వాసు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ మండల కేంద్రంలో తై బజార్ వేలంపాట

**దోమ ఏప్రిల్ 01 (జనంసాక్షి):** దోమ మండల కేంద్రంలోని దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ తైబజార్ వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో నలుగురు పోటాపోటీగా సవాలు చేసి చివరకు 157000 /- ఒక లక్ష యాభై ఏడు వేల రూపాయలకు జాకారం నారాయణ్ సొంతం చేసుకున్నాడు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, వార్డు మెంబర్ చాకలి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, శివ కుమార్, రహీమ్, కిట్టు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....



# దుప్చర్లలో ఇసుక వేలం పాట..

## రూ.2,01,000 ఆదాయం:ఆర్ఐ శిరీష



**బొంరాస్‌పేట ఏప్రిల్ 1(జనంసాక్షి):** బొంరాస్‌పేట మండలంలోని దుప్చర్ల గ్రామ శివారులో సీజ్ చేసిన ఇసుక డంపులకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. మంగళవారం పట్టుకున్న 50 ట్రాక్టర్ల ఇసుకతో పాటు, బుధవారం సీజ్ చేసిన మరో 30 ట్రాక్టర్ల ఇసుకకు రెవెన్యూ అధికారులు వేలం వేశారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రూ. 2,01,000 పాడుకుని ఇసుకను దక్కించుకున్నట్లు ఆర్ఐ శిరీష వెల్లడించారు. ఈ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయనున్నట్లు తెలిపారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలి

### జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం

**కుల్కచర్ల, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం అన్నారు.బుధవారం మండలం లో పలు ఎరువుల డీలర్ల షాపులను, ఎరువులకు సంబంధించిన రికార్డులను, బిల్లు రిజిస్టర్లను పరిశీలించి, యూరియా నిల్వలను తనిఖీ చేశారు. యూరియాను యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మాలని, ఇందుకు గాను రైతులకి విస్తృతంగా అవగాహన కల్పించాలని షాపుల యజమానులను, అధికారులను ఆదేశించారు.రాబోయే వానకాలానికి సంబంధించిన విత్తనాలను సిద్ధం చేసుకొని నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని సూచించారు. వరిలో ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తున్న కారణంగా సన్న రకాలైన వరి విత్తనాలు రైతులకి అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరా స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి బాబు పాల్గొన్నారు.



# మణికొండలో శ్మశానవాటిక సమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండలో శ్మశానవాటిక సౌకర్యాల లేమిపై బీఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మర్రిచెట్టు సమీపంలోని శ్మశానవాటిక ప్రాంతంలో “ప్రజలతో ప్రజల కొరకు” కార్యక్రమం భాగంగా ప్రజాభిప్రా య సేకరణ చేపట్టారు.స్థానికుల వివరాల ప్రకారం, గతంలో 3 వేల జనాభా కోసం ఏర్పాటు చేసిన శ్మశాన సదుపాయాలు ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జనాభా 3 లక్షలకు చేరుకున్నప్పటికీ ఒకే వైకుంఠ యాత్ర వాహనం, రెండే దహన చితిలతోనే నిర్వహణ జరుగుతోం దని, దీంతో అంత్యక్రియల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి శ్మశానవాటికలో అవసరమైన సౌకర్యాలు పెంచాలని కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, విజయలక్ష్మి, మహమ్మద్ ఆరిఫ్, రాజేంద్ర ప్రసాద్‌లు అధికారులను డిమాండ్ చేశారు.

# బుద్వేల్‌లో చర్చి స్థల వివాదం స్పీకర్‌కు వినతి



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో చర్చి స్థలాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం తమ ఆధీనంలోకి తీసుకుని పహారి గోడ నిర్మాణం, గేట్ ఏర్పాటు చేస్తున్న అంశంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి వివరించి, తగిన పరిష్కారం చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అభయాంజనేయ స్వామి అభిషేకం,హోమం

### నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం



**బొంరాస్ పేట,(జనంసాక్షి):** మండల పరిధిలోని సూర్య నాయక్ తండాలో అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం నవగ్రహాల హోమం, ఆంజనేయస్వామి అభిషేకం,అలంకరణ, మంగళహారతి కార్యక్రమాలు పురోహితులు జోషి సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా వైభవంగా జరిగాయి.గురువారం ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవగ్రహ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా గిరిజన మహిళలు యువకులు చేసిన నృత్యాలు, భజన కీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## అంబర్‌పేట్‌లో రోడ్ల దుస్థితి ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలు



**హైదరాబాద్, (జనంసాక్షి):** నగరంలోని అంబర్‌పేట్ గాంధీబొమ్మ సమీపంలో ఫ్లైఓవర్ కింద రహదారి పరిస్థితి రోజురోజుకీ దారుణంగా మారుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నడిరోడ్డుపై గుంతలు అధికంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఐదు నుంచి ఆరు మంది వరకు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ, ఇది ప్రధాన రహదారి అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి రామంతాపూర్ వైపు వెళ్లే మార్గం మొత్తం గుంతలతో నిండిపోవడంతో ఎక్కడా సరిగా ప్రయాణించడానికి వీలులేకపోతుందని స్థానికులు చెబుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వారు కోరుతున్నారు.

## కేంద్రం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి

### సీఐటియు మండల కార్యదర్శి కిష్టప్ప




**శామీర్ పేట, (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపల్ నందు నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయ్యాలని శామీర్ పేట్ మండల సీఐటీయూ మండల కార్యదర్శి కిష్టప్ప అన్నారు.బుధవారం రోజు రద్దు చేసిన కార్మిక చట్టాలను యథా విధంగా ప్రవేశపెట్టాలని అలియాబాద్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర సిఐటియు కార్మికులు, మున్సిపల్ కార్మికులు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఎం కిష్టప్ప. మండల కార్యదర్శి మరియు వై ఎల్లయ్య. సి గోపాల్ గౌడ్ మెరుగు శ్రీనివాస్,మున్సిపల్ కార్మికులు ఆరోగ్యం, పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ రామాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** అయ్యప్ప స్వామి జన్మదినం (ఉత్తర నక్షత్రం) సందర్భంగాబౌద్ధనగర్ రామాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడి పూజ కార్యక్రమానికి టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజ కార్యక్రమంలో రామాలయం ఆలయ చైర్మెన్ భరద్వాజ్ , బౌద్ధనగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గరిగె ప్రవీణ్ కుమార్ , వేణు, రాము , చెర్రీ ,గుణ , రాజు , గోపి ,నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలుగా నీలమ్మ

### ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం ఎన్నిక



**కోట్ పల్లి ఏప్రిల్ 01(జనంసాక్షి):**మండలంలోని 18 గ్రామ పంచాయతీల సర్పంచులకు గాను బుధవారం బుగ్గపురం ఫంక్షన్ హాల్లో మండల కమిటీ నిర్వహించారు. సర్పంచుల సం యం మండల అధ్యక్షురాలుగా రాంపూర్ సర్పంచ్ డాక నీలమ్మ మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూన్నామన్నారు. సర్పంచుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండల ఉపాధ్యక్షులుగా చెన్నాకర్, అనీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవికుమార్, కార్యదర్శిగా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా అమృతమ్మ, కోశాధికారిగా రాజేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా హేమలత శ్రీశైలం, దేశ్ముక్ మహేందర్, స్పోక్ పర్సన్ గా ప్రతిభను ఎన్నుకున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**మర్పల్లి ఏప్రిల్ 01 (జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందులు, పాత కేసులు ఉండడంతో తీవ్ర ఒత్తిడికి గురై ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మర్పల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల పాపిరెడ్డి (58) భార్య పద్మమ్మ ఇద్దరు కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరికీ వివాహం జరిగింది. గత 11 నెలల క్రితం కుమారుడు రాఘవరెడ్డి మృతి చెందడంతో పాపిరెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. కుటుంబంలో చాలా ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, పాత కేసులుతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. మంగళవారం రాత్రి భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిన పాపిరెడ్డి బుధవారం ఉదయం 6:30 గంటలకు అదే గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి లో వేప చెట్టుకు ఉరియోసుకొని మృతి చెందాడు. గ్రామానికి చెందిన కొంతమంది చూసి గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. పాత కేసులు, ఆర్థిక ఇబ్బందులతోనే మనస్థాపానికి గురై నా భర్త ఉరివేసుకొని చనిపోయాడని మృతుని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని తెలిపారు.

## ప్రజా శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా పనిచే చేస్తాం

– కోలన్ హనుమంత రెడ్డి...



**నిజాంపేట్ ఏప్రిల్ 1(జనంసాక్షి):** నిజాంపేట్ నియోజకవర్గం బహదురుపల్లి నుంచి దూలపల్లి వరకు ఉన్న ఫారెస్ట్ రోడ్డును కొల్లాపూర్ నియోజక వర్గ కుతుబుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల ప్రారంభించడంపై ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌరీష్, మాజీ సర్పంచ్ మైసగిరి శ్రీనివాస్, మన్నె రాజు (చైర్మన్, ఫిషరీస్ -- మేడ్చల్ జిల్లా), మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ రషీర్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ప్రసన్న కుమార్, కుమార్ యాదవ్, సాదు యాదవ్, వేణు, దుద్దు రాహుల్, శివకుమార్ గౌడ్, ప్రశాంత్ కుమార్ గౌడ్, సాయి కుమార్ యాదవ్, పండరీరావు, నరేందర్ (రాజు), మోహన్, మల్లేష్, శ్రవణ్ కుమార్, అకోడే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి మరింత కృషి

### మున్సిపల్ పరిధిలో సిసి రోడ్లకు ప్రారంభోత్సవాలు



**శంకర్ పల్లి, ఏప్రిల్ 01(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని రెడ్డి కాలనీ, టీచర్స్ కాలనీ, మరియు భవాని నగర్ కాలనీలలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ బుధవారం కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో శంకర్పల్లి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని మరియు మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాయిస్ చైర్పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్స్ ఆనంద్, గణేష్, ఫైముదబేగం సమీయోద్దీన్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలి

### జిల్లా అధికారులు పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలో ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించ నున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.ఈ గ్రామసభలకు గ్రామ ప్రజలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘాలు, నాయకులు, వివిధ కులాల సంఘాల సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

# మెరుగైన ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటే తమ ప్రధాన లక్ష్యం: సిఎంసి కమిషనర్

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు సమగ్రమైన రవాణా వ్యవస్థను అందించడం ద్వారా ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని విచ్ఛిన్నం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సైబరాబాద్ లో మెరుగైన ట్రాఫిక్ రవాణా వ్యవస్థ నిర్వహణ కోసం "ట్రాఫిక్ కన్వర్జెన్స్" పేరుతో సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ ఇంజనీర్, ఉన్నతాధికారులతో పాటు ట్రాఫిక్ పోలీస్ మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థ కదలికలు నగర పరిపాలన విధానంపై ప్రభావం చూపుతున్నందున తదనుగుణ కీలక అంశాలపై చర్చించి పరిస్థితులను సమీక్షించారు. ఈ క్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి నిల్వ పాయింట్లు, ప్రధానంగా పదేపదే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణను కొనసాగించడంద్వారా సదరు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నీటి నిల్వ ప్రాంతాలు శేరిలింగంపల్లి జోన్ పరిధిలో 20 ఉన్నాయని, కూకట్పల్లి జోన్ పరిధిలో తొమ్మిది ప్రాంతాలు, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో తమ దృష్టికి రావడం జరిగిందని, సంబంధిత సిఎంసి, పోలీస్ విభాగం అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల నివారణకు పరిష్కార మార్గం చూడాలని కోరడం జరిగింది. సైబరాబా ద్ పోలీస్ కమిషనరేట్ నియంత్రణలో సుమారు 21 వేల సిసి కెమెరాలు ఉన్నాయని, సిసి కెమెరాల ద్వారా పారిశుధ్యం, నిర్మాణ వ్యర్థాల అక్రమ డంపింగ్, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ,ఇతర మున్సిపల్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షించే అవకాశాలను పరిశీలించాలని సైబరాబాద్ సిపి, ఇతర ఉన్నతాధికారులకు వివరించారు. నిర్మాణాత్మక కార్యాచరణ రూపొందించి అమలుపరచడానికి అవసరమైతే



పోలీసు అధికారుల సహకారంతో వారిని సమన్వయం చేసుకొని మరిన్ని సీసీ కెమెరాలను అమర్చడానికి సిఎంసి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. కార్పొరేషన్ పరిధిలో వెలుతురు సరిగ్గా లేని ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి ఆ జాబితాను సిద్ధం చేయడంతో పాటు అవసరమైన మేర వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో చీకటి లేకుండా చూడాలని, మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్డు విస్తరణ, ఫుట్ పాత్‌ల తొలగింపు కోసం సిఎంసి చీఫ్ సిటి ప్లానర్, పోలీస్ అధికారులు, జోనల్ కమిషనర్లు ఒకరికొకరు సమన్వయం కార్యాచరణతో ముందుకు సాగాలని సిఎంసి కమిషనర్ ఆదేశించారు.

# ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనంతో దొంగగా మారిన వ్యక్తి అరెస్ట్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనంగా మారడంతో ఓ వ్యక్తి సిలిండర్ల దొంగతనానికి పాల్పడుతూ మాదాపూర్ పోలీసులకు చిక్కడం జరిగింది. పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన సందీప్ కుమార్ రెడ్డి(24) ఫుడ్ డెలివరీ బాయ్ గా పని చేస్తూ బాచుపల్లి పరిధి సాయి నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో అతను ఆన్లైన్ బెట్టింగ్ కు బానిసగా మారడంతో డబ్బుల కోసం దొంగతనాలను అలవాటుగా మార్చుకున్నాడు. ఇందులో భాగంగా ఆన్లైన్ ఫుడ్ ను డెలివరీ చేసే క్రమంలో హాస్టళ్లు, మెస్ లు, టిఫిన్ సెంటర్ వంటి ప్రాంతాలను ఎంపిక చేసుకొని రాత్రి వేళల్లో వాటిలోని కమర్షియల్ సిలిండర్లను, విలువైన వస్తు సామాగ్రిని దొంగిలించి అమ్ముకోవడం రివాజుగా మార్చుకున్నాడు. ఇందులో భాగంగా మాదాపూర్ పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు సిసి టీవీ ఫుటేజ్ లు,



ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సందీప్ కుమార్ రెడ్డిని అనుమానించి అతనిపై నిఘాను పెంచగా చివరకు పట్టుబడడంతో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా లక్షా 50వేల రూపాయల విలువచేసే 31 సిలిండర్ లను పోలీసులు అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాదాపూర్ పోలీస్ అధికారులు తెలిపారు. కాగా ఇతను మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులలో, బాచుపల్లి, కెపిహెచ్బి, కూకట్పల్లి, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కో సిలిండర్ దొంగతనం కేసులో సందీప్ కుమార్ రెడ్డి పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# బాకారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరం..

**మొయినాబాద్, (జనంసాక్షి):** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని బాకారం జాగీర్ గ్రామ ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు, జిల్లా వైద్యాధికారిని లలితా దేవి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బాకారం జాగీర్ గ్రామంలోని ప్రజలకు బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ వ్యాధులకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని ప్రజలకు వివిధ వ్యాధులపై పరీక్షలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త



వహించాలని, అలాగే నేటి కాలంలో ఎక్కువ శాతం ప్రజలు గుండెపోటుకు గురవుతున్నారని అన్నారు. అనంతరం గుండెపోటుకు గురైన వ్యక్తులకు సీపీఆర్ చేసి ప్రజల ప్రాణాలు ఏ విధంగా కాపాడాలోనని, వైద్యులు ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, పంచలింగాల రాధిక, బంధి అనిల్, ఉపేందర్ యాదవ్, దినేష్ రెడ్డి, కొండకల్ల శ్రీకాంత్, కొండకల్ల మహేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్, డాక్టర్.అన్నపూర్ణ, ఏఎన్ఎమ్ అపర్ణ, భారతి, ఆశ వర్కర్లు స్వప్న, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# మేడిపల్లిలో డ్వాక్రా భవన నిర్మానానికి భూమిపూజ



**యాచారం, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** మేడిపల్లి నక్కర్త లో నూతనంగా మంజూరైన డ్వాక్రా భవన నిర్మాణానికి నకర్త ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ దగ్గర సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో భూమి పూజ, ముగ్గు వేయుటం జరిగింది. గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ ఏపీఎం రవీందర్, వెలుగు సీసీ గణేష్, వివోఏసునీత, పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య ఆయా పార్టీల నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం

# అమలులో ప్రభుత్వాలు ఉదాసీనం ఉన్నాయి

**సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు బొడ్డు రవి.**



**యాచారం, (జనంసాక్షి):** విద్యా హక్కు చట్టం అమలులో ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉన్నాయని సేవ్ టీచర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొడ్డు రవి ఆవేదన వ్యక్తం చేశారు.విద్యను ఉచితంగా పొందడం ప్రతి బాలబాలికకు ప్రాథమిక హక్కు. ఈ హక్కును అమలు చేయడానికి భారత ప్రభుత్వం విద్యా హక్కు చట్టం -- 2010ను అమల్లోకి తీసుకువచ్చింది.ఈ చట్టం ప్రకారం, 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి చిన్నారికి ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యతగా నిర్ణయించబడింది.ఈ చట్టం 1 ఏప్రిల్ 2010 నుండి అమలులోకి వచ్చింది. అలాగే,భారత రాజ్యాంగంలోని 86వ సవరణ ద్వారా ఆర్టికల్ 21ఏ కింద విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు.అంటే,ప్రతి చిన్నారికి విద్యను అందించడం కేవలం విధానం కాదు,అది ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యత. అయితే,ఈ చట్టం అమలులోకి వచ్చి పదహారేళ్లు పూర్తయ్యినా కూడా,అనేక ప్రాంతాల్లో సరైన అమలు కనిపించడం లేదు. ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఇంకా నాణ్యమైన ఉచిత విద్యను పొందడంలో వెనుకబడి ఉన్నారు. ఈ చట్టం ప్రకారం,ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఇవ్వాలి.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిబంధన పూర్తిగా అమలు కావడం లేదు. విద్యా హక్కు చట్టం కేవలం పుస్తకాలలో ఉండకూడదు.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం,సమాజం కలిసి కృషి చేయాలి.హక్కులను అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు,మన అందరి సామాజిక కర్తవ్యం అని సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు బొడ్డు రవి విద్యా హక్కు చట్టంను ఇప్పటికైనా ప్రభుత్వాలు సక్రమంగా అమలయ్యేట్టట్లు కృషి చేయాలని అన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి**

**శంకర్ పల్లి, (జనంసాక్షి):** మండలంలోని మహాలింగాపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ మాచన్న రాఘవేందర్ రెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మరియు కూలీలకు అవసరమైనటువంటి త్రాగునీరు,పనులుచేసే ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు మరియు ప్రథమ చికిత్స వంటి కనీస అవసరాలను కూలీలకు అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంతారం శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# డీఎస్పీ వెంకటేష్‌కు విశ్వ సేవారత్న పురస్కారం

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**



పోలీసు శాఖలో నిజాయితీకి నిలువుటద్దంగా చెప్పుకునే డీఎస్పీ వెంకటేష్‌కు "విశ్వ సేవారత్న" పురస్కారం లభించింది. ఖమ్మం జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం వరంగల్ జిల్లా మామనూరు డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా "విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉగాది పురస్కారాల్లో డిఎస్పి వెంకటేష్‌కు 'విశ్వసేవ రత్న' పురస్కారం దక్కింది. వివిధ రంగాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న ప్రముఖులకు 'విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్' ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఇందులో





భాగంగా ఈ అవార్డుకు ఎంపికైన వెంకటేష్‌కు హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం ఈ పురస్కారాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కేఎం కిరణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి పాల్గొనగా కమిటీ సభ్యులైన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఆచార్య, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘాల చైర్‌పర్సన్ పార్వతమ్మ, ఉభయ రాష్ట్రాల నుంచి వచ్చేసిన విశ్వకర్మ బంధువులు హాజరయ్యారు. ఈ పుష్కరానికి తనను ఎంపిక చేసిన విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ కమిటీకి డీఎస్పీ వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# మాజీ ఎంపీ మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమం

**మొయినాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి గడ్డం చంద్రకళ ఇటీవలే మార్చ్ 22న ఆదివారం నాడు అనారోగ్యంతో మరణించారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి గడ్డం చంద్రకళ దశదినకర్మ బుధవారం మాదాపూర్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ పల్లగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ హాజరై గడ్డం చంద్రకళ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శంకర్, వజీర్, సదానందం గౌడ్, బైకని మల్లేష్ యాదవ్, భాస్కర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకమిటీ రైతు సేవకే పునరంకితం కావాలి

## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని స్టార్ బ్యాంకేట్ హాల్‌లో నియోజకవర్గ ఆత్మ కమిటీ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్నారు.ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా కాసం లింగా రెడ్డి, వైస్ చైర్మన్ గా మల్సూర్, 24 మంది కమిటీ మెంబర్లుగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ పథకం రైతులకు అభివృద్ధి, శిక్షణ, నూతన ప్రదర్శన క్షేత్రాలు వంటి కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.రైతులను పామాయిల్, సెరికల్చర్ సాగువైపు మళ్లించేలా రైతులను చైతన్యపరచాలని సూచించారు. భవిష్యత్‌లో రైతులకు అధిక ఆదాయాలు ఆర్జించేందుకు పంట మార్పిడి తప్పదన్నారు.ఆయిల్ ఫామ్ తోటలు విరివిగా పెంచేలా రైతన్నలకు ఆధునిక పద్ధతుల గురించి అవగాహన కల్పించాల్సిన పెద్ద బాధ్యత ఆత్మ కమిటీపై ఉందన్నారు.నియోజకవర్గంలో ఎకరాల్లో పామాయిల్, విత్తన సాగు చేసేలా రైతులను ఆత్మ కమిటీ ప్రోత్సహించాలని సూచించారు.రైతులకు బ్యాంకుల్లో అప్పులు కాదు, నిల్వ ఉండేలా రైతు శ్రేయస్సుకై ఆత్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారులు కృష్ణ సందీప్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోకి 'ఇండియా ఆర్ట్ ఫెస్టివల్'

## జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులు సందడి


**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారతదేశంలో ప్రముఖ సమకాలీన కళా ప్రదర్శనల్లో ఒకటైన ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ (ఐఏఎఫ్) మళ్లీ హైదరాబాద్ నగరానికి రానుంది. ఏప్రిల్ 3 నుండి 5 వరకు జూబ్లీహిల్స్‌లోని కన్వెన్షన్ సెంటర్ (రోడ్ నెం.51)లో ఈ మూడు రోజుల ఆర్ట్ ఫెస్టివల్ జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం 11:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. దేశ విదేశాల నుండి వచ్చిన కళాకారులు, గ్యాలరీల వేలాది కళాఖండాలు ఈ వేడుకలో ప్రదర్శించబడనున్నాయి. ఈసారి ఫెస్టివల్‌కు ప్రత్యేకత ఏమిటంటే, హైదరాబాద్‌లో కేంద్రంగా ఉన్న జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌కు వేదిక మారడం. నగరంలోని ప్రముఖ సాంస్కృతిక, వాణిజ్య కేంద్రంగా ఉన్న ఈ ప్రదేశం కళాభిమానులకు మరింత సౌలభ్యాన్ని కల్పించనుంది.



2011 నుండి ముంబై, న్యూ ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న ఇండియా ఆర్ట్ ఫెస్టివల్, సమకాలీన కళను అందరికీ చేరువ చేసే ప్రముఖ వేదికగా ఎదిగింది. గ్యాలరీ ప్రదర్శనలతో పాటు 'ఆర్టిస్ట్ పావిలియన్' ద్వారా స్వతంత్ర కళాకారులు తమ కృతులను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించడం ఈ ఫెస్టివల్ ప్రత్యేకత. ఈ హైదరాబాద్ ఎడిషన్‌లో 3,000కు పైగా కళాఖండాలు ప్రదర్శించబడను న్నాయి. పెయింటింగ్స్, శిల్పాలు, డ్రాయింగ్స్, మిక్స్ మీడియా వర్క్స్‌తో పాటు భారతీయ సాంప్రదాయ కళలకు ఆధునిక రూపకల్పనలను కూడా చూడవచ్చు. ఫిగరేటివ్, అబ్స్ట్రాక్ట్ నుండి ప్రయోగాత్మక విజువల్ ఎక్స్‌ప్రెషన్స్ వరకు విభిన్న శైలులు ప్రేక్షకులను ఆకట్టుకోనున్నాయి. ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ డైరెక్టర్ రాజేంద్ర పాటిల్ మాట్లాడుతూ, "కళాకారులు, గ్యాలరీలు, కళాభిమానులు, కలెక్టర్ల మధ్య నేరుగా అనుసంధానం ఏర్పడే ప్రజాస్వామ్య వేదికను సృష్టించడం ఈ ఫెస్టివల్ లక్ష్యం" అని తెలిపారు. ఈ ఎడిషన్‌లో దేశ విదేశాల నుండి అనేక ప్రముఖ ఆర్ట్ గ్యాలరీలు పాల్గొననున్నాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, ఉదయపూర్, బరోడా వంటి నగరాలతో పాటు సింగపూర్, అమెరికా వంటి దేశాల గ్యాలరీలు తమ ప్రత్యేక కలెక్షన్లను ప్రదర్శించనున్నాయి. ప్రఖ్యాత కళాకారులు జోగెన్ చౌధురి, లక్ష్మా గౌడ్, రమేష్ గొర్జాల, లక్ష్మణ్ ఎలే, ఎం.ఎఫ్. హుస్సేన్, పి. గ్నాన్, ప్రవీణ్ ఉపాధ్యే తదితరుల కృతులు ఈ ప్రదర్శనలో కనిపించనున్నాయి. అలాగే దెవ్ మెహతా, వివేక్ కుమావత్, డీవీఎస్ కృష్ణ, రామ్‌దాస్ లోభి, సుజాత ఆహేర్, సంచిత్ జైన్, కల్పన ఆర్య, నిధి శర్మ, సయేద్ జుబేర్ బకర్, కుమార్ గైక్వాడ్, షాలిని అగర్వాల్, సిద్ధార్థ్ శింగాడే, సచిన్ సాగరే వంటి సమకాలీన కళాకారుల కృతులు కూడా ప్రదర్శించబడను న్నాయి.

దేశవ్యాప్తంగా వందలాది యువ మరియు మధ్యస్థాయి కళాకారుల పాల్గొనడంతో ఈ ఫెస్టివల్ కొత్త కళాత్మక స్వరాలను పరిచయం చేసే అరుదైన వేదికగా నిలుస్తుంది. హైదరాబాద్ ఎడిషన్ నగరంలోనే అతిపెద్ద కళా సమాహారాల్లో ఒకటిగా నిలిచి, కళాకారులు, గ్యాలరీలు, కలెక్టర్లు, కళాభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమకాలీన భారతీయ కళా వైవిధ్యాన్ని మరియు సృజనాత్మకతను వేడుకగా జరుపుకోనుంది.





# పదవీ విరమణ ఉద్యోగానికి తప్ప మనిషికి కాదు

## అన్ని వృత్తుల కంటే ఉద్యోగ వృత్తి వెలకట్టలేనిది

## గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు



**మొయినాబాద్ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి తప్ప వ్యక్తికి కాదని చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు అన్నారు మంగళవారం నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలడ కళాశాల లో గత 36 సంవత్సరాలుగా సుదీర్ఘంగా సేవలందించిన పీజిటి తెలుగు మాస్టర్ దంతోజు సత్యం ను పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జ్యోతి ప్రజలను అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సభాధ్యక్షులు గురుకుల పాఠశాలడ కాళశాల ప్రధానాచార్యులు శౌరి రాజు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులను తన జ్ఞానం ద్వారా జ్ఞానవంతులను చేసినటువంటి సత్యంను అభినందించారు దేశంలో టీచర్ అనే వృత్తి అన్నిటికంటే గొప్ప వృత్తి అని టీచరుగా పనిచేయడం అంటే ఈ జీవితానికి ఒక స్వార్ధకత ఉంటుందని అలాంటి వృత్తిని ఎంచుకున్న సత్యం ని అభినందించారు వారు చేసిన సేవలను కొనియాడారు శ్రీ శ్రీ చెప్పినట్లుగా విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమైనట్టు భవిష్యత్తు నిర్మాణం అవుతుందని చెప్పినటువంటి మాటలను గుర్తు చేశారు, చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు మాట్లాడుతూ అలనాడు చిన్నతనములో గురువులు చెప్పిన పాఠాలు విన్న ప్రయోజకుడై నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు సత్యం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తు తరాల విద్యార్థులు ఉపాధ్యాయుల జీవిత పాఠాలను పుస్తక పాఠాలను వింటూ చదువుకొని వారు కూడా ప్రయోజకులు కావాలని గొప్ప స్థాయిలో ఉండాలని జీవితంలో పదవి విరమణ తప్పదని అది వ్యక్తికే విరమణ తప్ప జ్ఞానానికి కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపల్ అశోక్ బాబు, ఉపాధ్యాయులు దేవేందర్ గౌడ్, లక్ష్మణరావు, మల్లయ్య, రవీందర్, పిడి ఆదిబాబు పిటి గురువయ్య, విష్ణు, సునీత, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, చిలుకల శ్రీకాంత్, బుదుదుల శ్రీనివాస్ కృష్ణారావు, మహేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు

# నాగారం గ్రామంలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు భక్తులు తరలిరావాలి

## సర్పంచ్ పట్లోళ్ల ప్రశాంతి కుమారి మదనసింహారెడ్డి



**కొడంగల్, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** కొడంగల్ మండలం నాగారం గ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు శుభకార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. గ్రామంలోని శివాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం, అలాగే ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నవగ్రహాలు మరియు నాగుల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ పవిత్ర కార్యక్రమాలకు గ్రామ పెద్దలు, ప్రజలు, భజన మండలి సభ్యులు, భక్తులు, బంధువులు మరియు స్థానిక నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల ప్రశాంతి కుమారి మదనసింహారెడ్డి మాట్లాడుతూ విగ్రహాల ఊరేగి కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది. కావున రేపు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ పరిసరాలలో ప్రత్యేక పూజలు, హోమాలు మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు యువకులు భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడారంగంలో రాణించేందుకు గ్రామీణ యువత ముందుకు రావాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి



**మోమిన్‌పేట, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మారుమూల గ్రామాల యువత క్రీడల్లో రాణించి నైపుణ్యత సాధించి ఉన్నత శిఖరాలను అదిరోయించాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి మేక వనంపల్లి గ్రామ సర్పంచ్ కొన్నింటి సుశీల పేర్కొన్నారు. బుధవారం మోమినిపేట మండల పరిధిలోని లచ్చా నాయక్ తండాలో ఏ ఆర్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను, యూత్ కాంగ్రెస్, నాయకులు, తాప్సీరామ్, ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను గెల పొందిన సదాశివపేట్ మండలం ఇప్పాయిపల్లి తండాకు చెందిన విజేతగా నిలిచిన టీం కు మొదటి బహుమతి 30 వేల రూపాయలు అందుకున్నారు ద్వితీయ బహుమతి లచ్చా నాయక్ తండా చెందిన యువకులు రెండవ బహుమతి 20 వేలు అందుకున్నారు దీంతోపాటు రన్నర్ విన్నర్లకు కప్పులు ప్రధానం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడల పట్ల దృష్టి సారించి సమాజంలో అభివృద్ధి చెందాలని వాటిల్లో నైపుణ్యతను సాధించి, ఆయా క్రీడల్లో రాణించాలన్నారు. మారుమూల గ్రామాల్లో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని వారు కొనియాడారు. మండల పరిధిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించేందుకు యువత ఉత్సాహంతో ముందుకు వస్తే దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ క్రీడా పోటీలకు 30 టీములు వచ్చాయని, వాటిలో మొదటి బహుమతి 30,000, వేలు, రెండవ బహుమతి 20000 వేలు ఇచ్చేందుకు అంగీకరించిన దాతలను యువత అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్, బహుమతులు ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గిరి సింగ్, చౌహాన్ ఉప సర్పంచ్ లక్ష్మీచరణ్, ఆర్గనైజర్ లు సునీల్, భాస్కర్, మహేష్, రాజేష్ రామకృష్ణారెడ్డి కస్లాబాద్ సర్పంచ్ మోహన్ దేవరంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బంజయ్య భాస్కర్ రాము హరి రాజు సంతోష్ నాయకులు ముని కుమార్, సతీష్ ఆయా గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.





# ఓయూలో ఘనంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద బుధవారం ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోమ భావన గౌడ్, తెలంగాణ బహుజన సంఘం అధ్యక్షులు వేల్పుల సంజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మేరకు కేక్ కట్ చేసి, పోటీ పరీక్షల పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలను అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఓయూ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఓయూ అభివృద్ధిలో అడ్లూరి లక్ష్మణ్ పాత్ర ఉందన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, భీమ్ రావు నాయక్, రాజేందర్, చరణ్, అరుణ్, బరిగెల రాజు, చందు, ప్రవీణ్, రమేష్, కరుణాకర్, ప్రణయ్, శ్రీను, మల్లికార్జున్, శేఖర్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం

## బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు జేఏసీ జిల్లా అధ్యక్షులు గా జంగా రజనీకాంత్ యాదవ్ ఎన్నిక పట్ల హర్షం



**నందిగామ (జనంసాక్షి) :** తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమ కెరటం, సాహసోపేతమైన వ్యాఖ్యలతో.. ప్రాణాలకు తెగించే చేతలతో తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్రం సిద్ధించే వరకు అవిశ్రాంత పోరాటం చేసి ఉద్యమనేతగా వెలుగొందిన, నందిగామ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజనీకాంత్ యాదవ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల నందిగామ మండల ప్రజలు ,తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నందిగామ మండలం మారుమూల గ్రామీణ ప్రాంతమైన అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని జంగోనిగూడకు చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన జంగ రజనీకాంత్ యాదవ్ పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా అంచెలంచెలుగా ఎదుగుతూ సమాజ వికాసం కోసం , ముక్కుసూటి మనిషిగా..సమస్యలపై రాజిలేని పోరాటం చేస్తున్న నిరాడంబరుడుకి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం సరైనదేనన్నారు. ఉద్యమ పోరులో.. సకల జనుల సమ్మెలో, సాగర హారంలో, మిలీనియం మార్చ్ లో, సడక్ బంద్ లో జంగా రజనీకాంత్ చేసిన సేవలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రం సిద్ధించి పదేళ్లు ఉద్యమకారులను పట్టించుకున్న దాఖలాలు లేవనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఉద్యమకారున్ని ఆ పార్టీ నేతలు (సొంత పార్టీ) బిఆర్ఎస్ గుర్తించకపోయిన ఈ ప్రాంత ప్రజల గుండెల్లో రజనీకాంత్ ను పదిలంగా దాచుకున్నారే వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా నిక్కచ్చిగా..సమస్యలపై పోరాడే యువ నాయకుడు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల షాద్నగర్ నియోజకవర్గం,నందిగామ మండల గులాబీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## హెచ్ఎండీఏ నిధులతో నక్కలపల్లి గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు

**మొయినాబాద్, ఏప్రిల్ 01, జనంసాక్షి:** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ 5లక్షల నిధులతో సర్పంచ్ మంగళరం యాదయ్య ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్ లు గ్రామస్తులతో కలిసి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు చేయడం వలన రాత్రి సమయంలో గ్రామ ప్రజలకు మెరుగైన వెలుగు లభిస్తుందని అన్నారు. వీధి దీపాలు గ్రామంలో ఏర్పాటుతో గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. నక్కలపల్లి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సర్పంచ్ మంగళరం యాదయ్య ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్ లను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, జీవన్, తేజశ్రీ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి,నాయకులు గౌరీ రవి, రాజు గౌడ్, నవీన్, భాను గౌడ్, శ్రీకాంత్, విశాల్, సమీర్, జంగయ్య,సుధాకర్, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరు పాల్గొన్నారు.

## నవాబుపేట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర 18వ రోజు భీమ్ దీక్ష



**నవాబుపేట్ ఏప్రిల్ 1.( జనం సాక్షి )** నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దివిటీ ఆనందం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావు విగ్రహాలకుపూలమాలలు సమర్పించినా మండల అధ్యక్షులు దివిటి ఆనందం అంబేద్కర్ విగ్రహం వద్ద గత రెండు సంవత్సరాల నుండి భీమ్ దీక్షక్ కార్యక్రమానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చి 15,నా కాన్సిరాం జయంతి పురస్కరించుకొని భీమ్ శిక్షను ప్రారంభించిఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతివరకు భీమ్ దీక్ష అవుతుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం తెలిపారు.బీమ్ దీక్షలో భాగంగా నవాబుపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే,విగ్రహాలకు నిత్యమాల అలంకరించినైనది ఈ ప్రోగ్రాం 2018 నుండి మొదలుకొని ప్రతి సంవత్సరం 30 రోజులుమార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు దీక్ష కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఎక్కడ గ్రామంలోనైనా ముందుండి కార్యక్రమాలను కొనసాగిస్తారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు దివిటి ఆనందం,దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, కోశాధికారి నింగి జాన్, మాదిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్యామ్, పులు మామిడి లక్ష్మణ్, కళాశాల చిన్నారి విద్యార్థిదివిటీ అక్షయ,ప్రతిరోజు ఉదయం10, గంటలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువజన సంఘాల నాయకులు హాజరై ఈ కార్యక్రమానికి మండలం పరిధిలోని వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు కడిచెర్ల రామచంద్రయ్య,గణపురం శాంతి కుమార్, కడిచర్ల రామచంద్రయ్య, కృష్ణ, గేట్ వనంపల్లి ప్రసాద్, పద్మారావు, యావపూర్ అశోక్, ఎల్లకొండ రవీందర్, లింగంపల్లి కృష్ణ, కళాశాల విద్యార్థి అక్షర, తిమ్మారెడ్డిపల్లి నర్సింలు, భాస్కర్ పాల్గొన్నారు,

## ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా సీఎంఆర్ఎఫ్



**నవాబు పేట్ ఏప్రిల్ 1 ( జనం సాక్షి) :** నవాబ్ పేట్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 24 మంది లబ్ధిదారులకు 10 లక్షల 40వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, సర్పంచ్ల సంగం అధ్యక్షుడు మాలీష్ బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావు గారి వెంకటరెడ్డి, లింగంపల్లి సర్పంచి శోభన్ పరమేష్, మండల సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్, కందాడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, వడ్ల రాములు, రంగారెడ్డి, మహమ్మద్ ఖదీర్, కౌకుంట్ల వెంకటేశం, నవాబుపేట్ ఎస్సై గిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలితాలను మెరుగుపరచడంలో ప్రారంభ దశలోనే జోక్యం, చికిత్స పాత్ర



**డాక్టర్ రోహిత్ కిరణ్ చెరుకూరి**
కన్సల్టెంట్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ అండ్ డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్
ఎంబిబిఎస్ ఎండి (పీడియాట్రిక్స్), ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్ న్యూరాలజీ (పిజిడిడిఎన్)

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఒక బిడ్డ అభివృద్ధి ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో, ముఖ్యంగా జీవితంలోని తొలి సంవత్సరాలలో సమస్యలను గుర్తించినప్పుడు, ప్రారంభ దశలోనే జోక్యం ఒక పరివర్తనాత్మక పాత్ర పోషిస్తుంది. వైద్యులుగా, ప్రతి బిడ్డ వారి స్వంత వేగంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, సకాలంలో అందించే మద్దతు దీర్ఘకాలిక ఫలితాలలో గణనీయమైన మార్పును తీసుకురాగలదని మేము తరచుగా తల్లిదండ్రులకు భరోసా ఇస్తాము. ఒక బిడ్డ జీవితంలోని మొదటి కొన్ని సంవత్సరాలు మెదడు అభివృద్ధికి చాలా కీలకమైనవి. ఈ కాలంలో, మెదడు అత్యంత అనుకూలతను కలిగి ఉంటుంది, దీనిని మనం “న్యూరోప్లాస్టిసిటీ” అని పిలుస్తాము. దీని అర్థం ఏమిటంటే, సరైన జోక్యాలతో, అనేక అభివృద్ధి ఆలస్యాలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు, తద్వారా పిల్లలు సంభాషణ, కదలిక, అభ్యాసం, సామాజిక పరస్పర చర్యలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సహాయపడుతుంది. ప్రారంభ దశలోనే జోక్యం చేసుకోవడంలో సాధారణంగా స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపీ, బిహేవియరల్ థెరపీ వంటి అనేక రకాల చికిత్సలు ఉంటాయి. ఈ విధానం ఎల్లప్పుడూ బిడ్డ యొక్క నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడుతుంది. ఉదాహరణకు, ఆలస్యంగా మాట్లాడే పిల్లలకు క్రమబద్ధమైన భాషా ప్రేరణ నుండి ప్రయోజనం చేకూరవచ్చు, అయితే కదలికలలో ఆలస్యం ఉన్న మరొకరికి బలం మరియు సమన్వయాన్ని మెరుగుపరచడానికి ఫిజియోథెరపీ అవసరం కావచ్చు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ లేదా అభివృద్ధిలో జాప్యం వంటి పరిస్థితుల విషయంలో, చికిత్సల కలయిక తరచుగా ఉత్తమంగా పనిచేస్తుంది. ప్రారంభ దశలోనే జోక్యం చేసుకోవడంలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి, సమస్యను ముందుగానే గుర్తించడం. కళ్ళలోకి చూసి మాట్లాడకపోవడం, ఆలస్యంగా మాట్లాడటం, శబ్దాలకు పరిమితంగా స్పందించడం, లేదా కూర్చోవడం లేదా నడవడం వంటి అభివృద్ధి దశలను సాధించడంలో ఇబ్బంది వంటి సూక్ష్మమైన సంకేతాలను తల్లిదండ్రులే తరచుగా మొదటగా గమనిస్తారు. ఎక్కువ కాలం పాటు “వేచి చూసే” వైఖరిని అవలంబించకుండా, ఆందోళనలు కొనసాగితే అభివృద్ధి మూల్యాంకనం చేయించడం మంచిది. ప్రారంభ మూల్యాంకనం పిల్లలపై ఎలాంటి ముద్ర వేయదు; బదులుగా, అది సహాయానికి మార్గాలను తెరుస్తుంది. మరొక ముఖ్యమైన అంశం తల్లిదండ్రుల భాగస్వామ్యం. చికిత్స కేవలం వైద్యశాలకే పరిమితం కాదు అది పిల్లల దైనందిన జీవితంలోకి విస్తరిస్తుంది. ఇంట్లో చికిత్సా పద్ధతులను ఎలా బలోపేతం చేయాలో తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేసినప్పుడు, దాని ప్రభావం మరింత అర్థవంతంగా ఉంటుంది. ఇంటరాక్టివ్ ఆటలు, చదవడం లేదా నిర్దేశిత వ్యాయామాలు వంటి సాధారణ కార్యకలాపాలను క్రమం తప్పకుండా చేసినప్పుడు, అవి పురోగతిని గణనీయంగా మెరుగుపరుస్తాయి. కుటుంబాలలో సర్వసాధారణంగా ఉండే ఒక ఆందోళనను అపఖ్యాతి పాలవుతామనే భయాన్ని పరిష్కరించడం కూడా ముఖ్యం. ముందుగానే సహాయం కోరడాన్ని ఒక వెనుకడుగుగా కాకుండా, పిల్లలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా చూసేందుకు తీసుకునే ఒక చురుకైన చర్యగా భావించాలి. సకాలంలో జోక్యం చేసుకున్న చాలా మంది పిల్లలు సాధారణ పాఠశాల విద్య మరియు సామాజిక వాతావరణంలో సజావుగా కలిసిపోతారు. ముందస్తు జోక్యం అనేది కేవలం ఆలస్యాలను పరిష్కరించడం మాత్రమే కాదు; అది ద్వితీయ సవాళ్లను నివారించడం కూడా. ఉదాహరణకు, మాటలు ఆలస్యంగా రావడం (మాట్లాడటంలో ఆలస్యం)కు చికిత్స చేయని పిల్లలలో కాలక్రమేణా నిరాశ లేదా ప్రవర్తనా సమస్యలు తలెత్తవచ్చు. మూల సమస్యను ముందుగానే పరిష్కరించడం వల్ల ఇటువంటి సమస్యలను నివారించవచ్చు. పిల్లల సంరక్షణలో మనకున్న అత్యంత శక్తివంతమైన సాధనాల్లో ముందస్తు జోక్యం ఒకటి. సకాలంలో మద్దతు, స్థిరమైన చికిత్స, మరియు అవగాహనతో కూడిన తల్లిదండ్రుల భాగస్వామ్యంతో, పిల్లలు అద్భుతమైన పురోగతిని సాధించగలరు. మనం ఎంత త్వరగా స్పందిస్తే, ఫలితాలు అంత మెరుగ్గా ఉంటాయి. తరచుగా, ఆ పిల్లల భవిష్యత్తుకు అవకాశాలు అంత ఉజ్వలంగా ఉంటాయి.

# వ్యసనాలను జయించండి.. జీవితాన్ని గెలవండి




మనిషి జీవితంలో విజయాన్ని నిర్ణయించేది అతని అలవాట్లు. మంచి అలవాట్లు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తే, చెడు అలవాట్లు అంటే వ్యసనాలు అతడిని నెమ్మదిగా పతనానికి నెట్టేస్తాయి. వ్యసనం అనేది కేవలం మద్యం, దూమపానం, డ్రగ్స్, గంజాయి వంటి వాటికే పరిమితం కాదు; మనసులో ఉండే ఈర్ష్య, ద్వేషం, కామం, క్రోధం వంటి భావాలూ కూడా ప్రమాదకరమైన వ్యసనాలే. వ్యసనం ఏదైనా మొదట చిన్న అలవాటుగా మొదలవుతుంది. “ఇది ఒక్కసారి మాత్రమే” అనే ఆలోచనతో, ఒక్కసారే అని ప్రోత్సహించేవాళ్ళు ఉండడం వలన మొదలై క్రమంగా మీ జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరుతుంది. ఆకర్షణతో మొదలై వ్యసనం ఆధీనంలోకి వెళ్లే పరిస్థితి వస్తుంది. ఒక వ్యక్తి తనను తాను కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఇది శరీరానికే కాకుండా మనసుకీ, కుటుంబానికీ, సమాజానికీ హానికరం. మద్యం, దూమపానం, డ్రగ్స్ వంటి వ్యసనాలు మొదట తాత్కాలిక ఆనందం ఇస్తాయి. కానీ అవి క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తాయి, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. హృదయ సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, మానసిక అస్థిరత వంటి సమస్యలు పెరుగుతాయి. ఈ వ్యసనాలు మనిషి జీవితకాలాన్ని కూడా తగ్గిస్తాయి. ఈర్ష్య, ద్వేషం, కామం, క్రోధం వంటి భావాలు మనసును నశింపజేస్తాయి. ఇవి ఆలోచనలను చెడగొట్టి, మంచి నిర్ణయాలు తీసుకునే శక్తిని తగ్గిస్తాయి. ఈ వ్యసనాలు వ్యక్తిత్వాన్ని క్షీణింపజేస్తాయి మరియు అన్ని రకాల సంబంధాలను దెబ్బతీస్తాయి. నీ అనుకునే వారినందరిని దూరం చేస్తాయి. మీకు తెలియకుండానే మీరు ఒంటరి వారవుతారు వ్యసనాల వల్ల ఆరోగ్యం పాడవుతుంది కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి, ఆర్థిక సమస్యలు వస్తాయి, సమాజంలో గౌరవం తగ్గుతుంది, మనసులో నిస్సహాయత పెరుగుతుంది మనస్సు నియంత్రణ కోల్పోతుంది, అనవసరమైన పనులు, అనవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు, అనేక తీవ్ర నష్టాలు వాటిల్లుతాయి. జీవితంలో మార్పును కోరుకుంటే జయించే మార్గాలు గోచరిస్తాయి. స్వీయ అవగాహనతో మీలో ఉన్న వ్యసనాన్ని అంగీకరించడం మొదటి అడుగు. దృఢ సంకల్పంతో “ఇది నాకు అవసరం లేదు” అనే నిర్ణయం కఠినంగా తీసుకోవాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండే మంచి పరిసరాలు, సానుకూలమైన వాతావరణాన్ని ఎంచుకోవాలి. వ్యాయామం, ధ్యానం, పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లవైపు మనస్సును కేంద్రీకరించాలి. మార్పుకోసం మీ కుటుంబం, స్నేహితులు లేదా గురువుల సహాయం మొహమాట పడకుండా తీసుకోవాలి. వ్యసనాలను జయించడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ప్రతి చిన్న ప్రయత్నం ఒక పెద్ద మార్పుకు దారితీస్తుంది. జీవితం విలువైనది దానిని వ్యసనాల బానిసగా కాకుండా, విజయానికి మార్గదర్శకంగా మార్చుకోవాలి. సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే, మంచి పేరు సంపాదించాలంటే వ్యసనాలకు దూరంగా ఉండాలి. శరీరాన్ని, మనసును పవిత్రంగా ఉంచుకుంటేనే నిజమైన ఆనందం లభిస్తుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555, 9493613555**

